

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 8

## చాకిరి తప్పదు... వేతనం రాదు...

- మూడు నెలలుగా అందని వేతనం
- పండగకు పస్తులేనా అంటున్న కార్మికులు
- కార్మికుల సంఖ్యని పెంచి పని భారం తగ్గించాలి



**కోడేరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్న కూడా ప్రభుత్వాలు ఎంతకీ గ్రామపంచాయతీ కార్మికులపై కనికరం చూపకుండా వేతనాలు అందజేయడం లేదంటూ కోడేరు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామ పారిశుద్ధ కార్మికుల పనితీరు ఎంతో మెచ్చుకోదగినది అట్లాంటి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని చాలీచాలని వేతనాలతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదని పారిశుద్ధ కార్మికులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్యం పనులు చేస్తూ అనారోగ్యాల బారిన పడుతున్నప్పటికీ కూడా తమ విధులు నిర్వహిస్తున్నామని అలాంటి పారిశుద్ధ కార్మికులపై ప్రభుత్వం కనికరం చూపి కనీస వేతనాలు 26వేల రూపాయలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరుతున్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు నెట్టుకొస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప తమపై కనికరం చూపడలేదు అంటూ కార్మికులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నప్పటికీ కూడా గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంలో తమ పాత్ర కీలకమైనదని ఇట్టి గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించి మల్టీపర్పస్ విధానాన్ని కూడా రద్దుచేసి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరుతున్నారు. మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడంతో దసరా పండక్కి కూడా పారిశుద్ధ కార్మికులు పస్తులు ఉండాల్సిందేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అని పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

### వేతనాలు చెల్లించకపోతే ఉద్యమం తప్పదు



పారిశుద్ధ కార్మికులకు సంబంధించిన మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉండడం చాలా బాధాకరం. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులపై ప్రభుత్వం కనికరం చూపకుండా మూడు నెలలు జీతాలను పెండింగ్లో ఉంచడం చాలా దారుణం. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను విడుదల చేయాలి. లేని పక్షంలో ఉద్యమానికి సిద్ధం కాక తప్పదు.

**పి నరసింహ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడేరు**

### గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



గ్రామపంచాయతీ కార్మికుల పనులను గుర్తించి ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి. ప్రతినెలా ఒకటో తారీకు నాడు అకౌంట్లో డబ్బులు జమ అయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలి. అలాగే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి అనారోగ్యాల బారిన పడినప్పుడు కార్పొరేట్ వైద్యం చేయించుకునే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేక వైద్య సదుపాయం కల్పించాలి.

**సాయిబాబు, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షుడు, కోడేరు.**

## పల్లెగడ్డ ప్రజలకు అండగా ఉంటా ఎంపి.అరుణ భరోసా



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పల్లెగడ్డ ప్రజలు ఎవరూ భయపడవద్దు అని పాలమూరు ఎంపిడి కే.అరుణ భరోసా ఇచ్చారు. పల్లెగడ్డ ప్రజలు 4 వందల ఏళ్ల నుంచి ఇళు కట్టుకుని జీవిస్తుండగా దేవాదాయ శాఖ ఆస్థలం దేవాలయానిదని ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి కొందరిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం ఎంపి అరుణ పల్లెగడ్డను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏంపికీ తమ ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెగడ్డ ప్రజలకు భరోసా ఇచ్చారు.గత కొన్నేళ్లుగా వీళ్లంతా ఇక్కడే ఉంటున్నా రు గ్రామం పంచాయతీ కూడా ఏర్పాటయిందన్నారు.ఇంత జరుగుతుంటే దేవాదాయ శాఖ అధికారులు ఇన్ని రోజులు ఎటుపోయారనీ ప్రశ్నించారు.చిన్న రాజమూరు టెంపుల్ పేరుతో వేధిస్తే ఊరుకోమనీ హెచ్చరించారు. గ్రామకంఠం కింద 20 ఎకరాల భూమి ఉన్న మాట నిజమేనని అలాంటిది 400 ఏళ్లుగా ఇక్కడ స్థానికులు ఇల్లు కట్టుకుని ఉంటే ఇన్ని రోజులు దేవాదాయ శాఖ నిద్ర పోయిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంలో దేవాదాయ శాఖ పునరా లోచించాలనీ సూచించారు.కోర్టు కేసుల పేరుతో వేధిస్తామంటే సహించేది లేదన్నారు. ఒకటీ కాదు, రెండు కాదు సుమారు 400 ఏళ్ల నుంచి ఇక్కడే ఉన్న ప్రజలను వెళ్లి పోవడం సమంజసం కాదని అన్నారు.ఈ విషయంలో ఉన్నతాధికారులు అలోచించాలన్నారు. స్థానికులకు కేసుల నుంచి విముక్తి కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఈ సమస్యకు సమరస్యపూర్వకంగా పరిష్కారం చూపాలని సూచించారు. గ్రామస్థులకు ప్రశాంతత లేకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. నేను ఉండగా పల్లెగడ్డ ప్రజలకు ఏ కష్టం రానివ్వననీ, జిల్లా, రాష్ట్ర ఉన్నంతధికా రులతో మాట్లాడుతానని మీరు ఎవ్వరు భయపడొద్దని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, పార్లమెంట్ ఇంఛార్జి నర్సన్ గౌడ్,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, తిరుపతి రెడ్డి మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు విద్యార్థి, యువత, ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** విద్యార్థి యువత లక్ష్యసాధనను నిర్దేశించుకుని అందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు.. బాల బాలికలకు గదియే ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని పేద విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని,

## పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

- ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని రెవిన్యూ అంశాలపై కలెక్టర్ ఆరా, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలని పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు నాగర్‌కర్నూల్ ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత తహసీల్దార్ల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన సమస్యలపై విచారణ చేసి, భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. ప్రభుత్వ భూముల వివరాలు సక్రమంగా అప్‌డేట్ చేసి ఉంచాలని



సూచించారు. 2002లో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఉన్న 189 పోలింగ్ కేంద్రాలు ప్రస్తుతం 270 కేంద్రాలుగా పెరిగిన నేపథ్యంలో, ఆయా కేంద్రాల్లోని ఓటర్ల జాబితాను సరిచూసి, మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

మిగతా 2లో

## నిరుద్యోగుల జీవితాలపై విషం చిమ్ముతున్న కేటీఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోండి

- బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగులను మానసికంగా వేధించడం సిగ్గుచేటు
- గ్రూప్ -1 అభ్యర్థులపై నిందలు మోపి వారి జీవితాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నిరుద్యోగులపై విషం చిమ్ముతూ అవినీతి ఆరోపణలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు అందజేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై శుక్రవారం వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశారు రాష్ట్రంలోని 570 మంది గ్రూప్ 1 అభ్యర్థులు సంబంధిత అధికారులకు రూ.3 నుంచి 5 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని నిరాదార ఆరోపణలు చేసి ర్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో, కుటుంబాల్లో చిచ్చుపెట్టిన కె టి ఆర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు నిద్రాహారాలు మాని రేయింబవళ్లు కష్టపడి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని వారన్నారు రాజకీయ లబ్ధికోసం ఎలాంటి దారుణాల కైనా ఒడిగట్టె ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు కెటిఆర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, శరవంద, ఎల్ఐసి కృష్ణ, యాదగిరి, ఎస్ఎల్ఎన్ రమేష్ పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు విద్యార్థి, యువత, ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలనుకుంటే కుంటే నిబద్ధత కఠోర సాధన చేసి. ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారాతమ కలలను సాధించుకోవచ్చుని, యువత సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధింగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు శుక్రవారం పెద్దమందడి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులుసహకారంతో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లల్ని ఆకర్షించే విధంగా తరగతి గదులకు కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో పెయింటింగ్ వేయించారు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చేతుల మీదుగా పెయింటింగ్‌వర్క్‌ను పాఠశాల తరగతి గదులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఎస్పీకి విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. ఎస్పీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులను శాలువాతో ఎస్పీ సన్మానించారు పెద్దమందడి విద్యాశాఖ అధికారి, మంజులత, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, ప్రసన్నరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు జీకే శ్రీనివాస్, రోజా రాణి, కిరణ్ కుమార్, సుచిత్ర, ఈశ్వర్, మధు, పాఠశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

2002 ఓటర్ల జాబితాను ప్రస్తుత ఓటర్ల జాబితాతో సరిపోల్చి, స్పష్టమైన వివరాలను అందించాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 3888 దరఖాస్తులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని అర్జీలు పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు జారీ చేశారు, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందా వంటి అంశాలను ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు.సాధా బైనామా, పీఓటీ వంటి అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటవెంటనే నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులకు ఆమోదం తెలపాలని ఆయన అధికారులు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, డిటి రాములు, రమేష్ ,తదితరులు ఉన్నారు.

## విద్యుత్తు వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



**కొత్తకోటరూరల్ మేజర్‌న్యూస్:** కొత్తకోట మండల కేంద్రములోని కానాయపల్లి సబ్ స్టేషన్‌లో కొత్తకోటటౌన్ మండలం మరియు మధనాపురం మండలాల విద్యుత్తు వినియోగదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ విద్యుత్ వినియోగంలో ఎలాంటి సేవా లోపం తలెత్తినా వెంటనే స్పందిస్తామని, విద్యుత్తు మీటర్లు, బిల్లులు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల సమస్యలపై గానీ, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్తు సమస్యఉంటే పూర్తి వివరాలు నేరుగా మాకు అందజేయగలరని తెలిపారు. అనంతరం వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహ, నిస్సర్, ఏడిఈ శివశంకర్ రెడ్డి, డిఈ శ్రీనివాసులు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లె పాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, టౌన్ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎన్‌జే బోయేజ్, మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, ముజీబ్, సంద వెంకటేష్, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మాసన్న, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌తోపాటు 24 గంటల సేవలు అవసరం : పులిమామిడి పీహెచ్‌సీపై భాజపా నేతల విజ్ఞప్తి



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల సేవలను అందించాలని భాజపా నాయకులు మహేష్ గౌడ్, సి. అశోక్ కుమార్, ఎం. నరేష్ శుక్రవారం మహబూబ్‌నగర్ ఎంపీ డీ.కే.అరుణను పులిమామిడిలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 16 గ్రామాల ప్రజలకు కాన్పులు, అత్యవసర వైద్య సేవల కోసం పులిమామిడి పీహెచ్‌సీ కీలకమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రం రోజుకు 12 గంటలపాటు మాత్రమే సేవలు అందిస్తోందని, రాత్రి వేళల్లో మూసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల 24 గంటలపాటు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక ఊట్కూర్ మండల కేంద్రానికి మంజూరైన అంబులెన్స్‌ను నర్వ పీహెచ్‌సీకి బదిలీ చేశారని, ఊట్కూర్ మండల కేంద్రంలో కూడా తిరిగి అంబులెన్స్‌ను ఏర్పాటు చేసేలా చూడాలని ఎంపీని అభ్యర్థించారు.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలి మునిసిపల్ సిబ్బంది



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛోత్సవము కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు ఆదేశానుసారం నేడు లయోల హై స్కూల్ మరియు అక్షర టాలంట్ హై స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహనా కల్పించి వారిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. కమిషనర్, మేనేజర్‌ల సూచన మేరకు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులచే స్వచ్ఛతపై ప్రతిజ్ఞ అనగా మనం శుభ్రంగా ఉండడం ద్వారా మనతో పాటు మన వీధి, మన ఊరు తద్వారా దేశం మొత్తం పరిశుభ్రంగా ఉంచుతామని, శుభ్రతకు నా వంతుగా సంవత్సరములో 100 గంటలు కృషి చేస్తామని విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే మీ మీ కుటుంబాలలో శుభ్రత విషయమై తల్లితండ్రులకు కూడా అవగాహనా కల్పించి పరిసరాల పరిశుభ్రత కు సహకరించాలని సూచించారు. స్కూల్ విద్యార్థుల తో పాటు మునిసిపల్ ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీ సురేష్, నాగరాజు, నరేష్, అశోక్ కుమార్ గౌడ్, ఆనంద్ మరియు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న సాహితీ, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

- సాహితీవేత్తలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేత

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, పాలమూరు ,ప్రమీల శక్తి పీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న సాహితీవేత్తలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేయనున్నట్టు తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాకవి కాళోజి 112జయంతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137 వ జయంతి, తెలంగాణ సాహితీ దిగ్గజం ఆచార్య పాకాల యశోదారెడ్డి 97వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్కౌట్ అండ్ గైడ్స్ భవనంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సాహితీవేత్తలకు కాళోజి సాహితీ పురస్కారం, ఆచార్య పాకాల యశోదా రెడ్డి సాహిత్య పురస్కారం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయనున్నట్టు తెలిపారు. కాళోజి సాహితీ పురస్కార గ్రహీత ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డి, ఆచార్య పాకాల యశోదా రెడ్డి సాహితీ పురస్కార గ్రహీత తెలుగు జానపద సాహిత్య పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ చింతపల్లి వసుంధర రెడ్డి హాజరు కానున్నారని ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కవి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగే సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థసంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, విశిష్ట అతిథిగా ప్రముఖకవి ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వఅధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్పతో పాటు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఆచార్య పాకాల యశోదా రెడ్డి కుమార్తె లక్ష్మిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రముఖ కవులు హాజరుకారున్నారని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు సభ ప్రారంభ మౌతుందని, జిల్లాలోని సాహితీవేత్తలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కబడ్డీ పోటీలో మోడల్ స్కూల్ విద్యార్థుల విజయం



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మోడల్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ పోటీల విభాగంలో మోడల్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేందర్ విద్యార్థులను అభినందించి విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడలు మరియు విద్యలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టీఎల్ఎం మేళాకు రేవల్లి మండలం పాత తండా పాఠశాల ఎంపిక

- ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాధికారి



**రేవల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి టీఎల్ఏం మేళాకు రేవల్లి మండలంలోని పాత తండా ఉన్న పాఠశాల ఉపాధ్యాయిని ప్రియాంక ఎంపిక అయింది. శుక్రవారం మండల విద్యాధికారి బాల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ పాత తండా పాఠశాల ఉపాధ్యాయులైనా ప్రియాంక, రమేష్ లను శాలువాతో సన్మానించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో మండలం నుండి పాత తండా పాఠశాల నుండి ప్రియాంక ఉపాధ్యాయురాలు గణితం టీ ఎల్ ఎం జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయింది. దీనిని పురస్కరించుకొని మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటేష్ రామ్మూర్తి, గోపాల్, నందిని, రమేష్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కల్లు సురేందర్ రెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్:** రైతుని రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు కల్లు సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కదారి వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ నారయణ్ సర్పింహరెడ్డి అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో 60 శాతం సబ్సిడీతో మంజూరైన స్ప్రింక్లర్ పైపులను శుక్రవారం మండలంలోని సిరసనగండ్లలో 19 మంది రైతులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రైతులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌వో మహేశ్వరి, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, సిద్ధార్థ్ రెడ్డి, రమేష్ రెడ్డి, పగడాల వెంకటయ్య రామస్వామి, యాదయ్య, రాములు, మోహన్ రెడ్డి, అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగు భూమి ఉన్న- ధూప దీప నైవేద్యాలకు నోచుకోని శ్రీ చెన్నకేశవ స్వామి





**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అనే చందంగా తయారైంది వీపనగండ్ల లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం, గ్రామంలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయంలో చెన్నకేశవ స్వామి గత కొన్ని నెలలుగా ధూప దీప నైవేద్యాలకు నోచుకోకపోవడంతో వస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది, ఆలయానికి సంబంధించి సాగు భూమి ఉండగా అందులో జూరాల కాలువలో కొంత మేర కాలువలో భూమి పోవడం వల్ల ఉన్న భూమిని కొందరు రెండుకార్లు (యాసంగి, రబి) పంటలను సాగు చేసుకుంటున్నారు, ఆలయంలో స్వామివారికి పూజలు చేసే బ్రాహ్మణుడు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆనాటి నుండి ఇప్పటివరకు దేవుడికి ధూప దీప నైవేద్యాలు పెట్టేవారు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి సమీపంలో సర్వే నెంబర్లు 669లో 16.19 ఎకరాలు, 699 లో 11.30 ఎకరాలు, 700 లో 1.03 ఎకరాలు భూమి ఉండగా అందులో కొంత ఎకరాల భూమిని దళితులు సాగు చేస్తుండగా మిగతా భూమిని గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన కొందరు సాగు చేసుకుంటున్నారు. భూమిసాగు అవుతున్న స్వామివారికి నిత్య పూజ,ధూప దీప నైవేద్యాలు సమర్పించడానికి పూజారి నియమించాలనే ఆలోచన దేవాదాయశాఖ అధికారులకు కలగకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో నీటి సౌకర్యం ఉన్న పొలాలను కొందరు రైతులనుండి ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నారు. ఆ విధంగా లెక్క వేసుకున్న దేవాదాయ భూమి సాగులో ఉండటంవల్ల సంవత్సరానికి ఐదు లక్ష యాభై వేల రూపాయల వరకు గుడికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో దాని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో దేవుడికి ఎరుక ఆలయము అధికారులకు ఎరికేనని గ్రామస్తులు అంటున్నారు. భూముల నుంచి వచ్చే ఆదాయంతో ఆలయానికి పూజారిని నియమించి ప్రతిరోజు ధూప దీప నైవేద్యం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలలో మాలలకు తీవ్ర అన్యాయం

### - మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగాలలో 1747 పోస్టులకు నోటిఫికేషన్ వేయగా అందులో ఎస్సీలకు 118 పోస్టు కేటాయించడం జరిగిందన్నారు అందులో 90 మాదిగ కులాలకు 28 మాల కులాలకు కేటాయించడంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ అనుమంతు మండిపడ్డారు రోస్టర్ పాయింట్లలో 16 రోస్టర్ పాయింట్లు కేటాయించకుండా 22 రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా మాలలకు ఉద్యోగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని గ్యాంగ్ అనుమంతు మండిపడ్డారు ఈ విధముగా రోస్టర్ పాయింట్లు కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో మాలలంతా ఏకమై రాబోయే రోజుల్లో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు

## విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

### - డీఈఓ రమేష్ కుమార్




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, రమేష్ కుమార్ అన్నారు. శు క్రవారం కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో కల్వకుర్తి మండల స్థాయి పాఠశాల క్రీడలను శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ ప్రారంభించారు. వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ మండల స్థాయి క్రీడ పోటీల్లో పాల్గొని విద్యార్థులను అభినందించి క్రీడలను డిఇఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు, యువకులకు విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు పలు క్రీడాంశాల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటే విధంగా మెళకువలు పాటించాలన్నారు. నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ఆరితేరాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాలు ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో క్రీడా రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ క్రీడా పోటీలను, డీఈవో రమేష్ కుమార్ అధికారులతో కలిసి ఆటను ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్, పురం చందు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## మట్టిరోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని పర్సన్ దొడ్డి గ్రామం నుంచి మక్తల్ పట్టణానికి వెళ్లే మట్టి రోడ్డు మరమ్మత్తు పనులను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గత 15 ఏండ్ల నుండి మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి వర్షాకాలం వేస్తే పూర్తిగా గుంతల్లో నీళ్లుచేరి జలయమంతో ప్రజలు, వాహనదా రులు, రైతులునరకయాతన పడుతున్నారు. ప్రజల రాకపోకల ఇబ్బందులను గమనించిన మంత్రి డా" వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సుమారు 7 కిలో మీటర్ల వరకు మట్టిరోడ్డుకు మొర్రంతో మరమ్మతులు చేపట్టినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు శివరాం రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని, రానున్న రోజుల్లో నూతన బీటీ రోడ్డు వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మొర్రంతో మట్టి రోడ్డు ను తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడంతో ప్రయాణికులు, రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, యువకులు, పాల్గొన్నారు.

## ప్రేరణ తరగతులు, బోధన - అభ్యసన సామాగ్రి మేళా




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాటికొండలో విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు మరియు బోధన-అభ్యసన సామాగ్రి మేళాను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు సత్యనారాయణ, హేమచంద్రుడు విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసాలు ఇచ్చారు. వారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి అలవాట్లు అలవరుచుకోవాలని, చిన్ననాటి నుండే సరియైన ఆలోచన విధానాన్ని దృక్పథాన్ని విద్యార్థులు కలిగి ఉండవలెనని ఎల్లప్పుడూ పాజిటివ్ పద్ధతిలో ఆలోచించాలని తెలిపారు.ఏదైనా ఒక రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు కృషి చేస్తే భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. లక్ష్యాలను మాత్రమే ఏర్పరచుకోకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయవలెనని తెలియజేశారు. బోధన-అభ్యసన సామాగ్రి మేళాలో ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్టులకు సంబంధించిన బోధన పద్ధతులను, అభ్యసన సామగ్రిని ప్రదర్శించారు. విద్యార్థులు వాటిని ఆసక్తిగా వీక్షించి కొత్త నైపుణ్యాలను అలవర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలు యాదవ్ మాట్లాడుతూ బోధన సామగ్రి ద్వారా పాఠాలు నేర్పితే విద్యార్థులకు అవి ఎక్కువకాలం గుర్తుంటాయని అన్నారు. చదువుపై ఆసక్తి పెరిగి, విద్యను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, పద్మజ, రమేష్, సంధ్యారాణి, చెన్నయ్య, వెంకటేష్, శ్యామల, లక్ష్మీ స్వరూప, శోభా, సిఆర్‌పి నాగేందర్ పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ రథం శోభాయాత్ర



**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఎకల్ శ్రీ హరి సత్సంగ సమితి మాధ్యమంగా అయ్యోధ శ్రీరామ రథం అచ్చంపేట కేంద్రంగా శుక్రవారం శ్రీ భ్రమరాంభ దేవాలయం నుండి పురవీధిలో శోభా యాత్ర కార్యక్రమంలో అంగరంగా వైభవంగా జరిగింది. శ్రీరామ రథం ముఖ్యఉద్దేశ్యం ఏమింటి అంటే నిరుపేద భక్తుల దగ్గరకు భగవంతుని దర్శనం ప్రతిరోజు ఒక్క గ్రామంలో దర్శనం భాగ్యం చేయించడం దేశంలోని మ్కొత్తం 108 రథాలు తిరుతున్నాయని. అందులో భాగంగా మన తెలంగాణంలో 2 రథాలు తిరుగుతున్నాయని, 1 మన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ప్రారంభించడం జరిగిందని. ఇందులో ఉండే ఉత్సవ విగ్రహలు అయ్యోధ లో 108 రోజులు 108 మంది వేదపండితుల చేత ప్రాణప్రతిష్ట చేసిన ఈరథాలలో పెట్టి పంపడం జరిగిందని, భారతదేశంలో 1లక్ష పాఠశాలలు జరుగుతున్నాయని. ప్రతిఒక్క గ్రామంలో దేశభక్తి %ు% దైవభక్తి నింపాలి.వి రాఘవాచారి ప్రభాస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు సంభాగ్ గౌరవాధ్యక్షుడు వీరబొమ్మ లక్ష్మీనరసింహ, సమితి అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర దేవి, సంభాగ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ చాటాలి

### - మహబూబ్‌నగర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహంగీర్ పాష ఖాద్రీ



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించాలని రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, మహబూబ్‌నగర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహంగీర్ పాష ఖాద్రీ అన్నారు. పోటీలకు వెళు న్న క్రీడాకారులను జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీరోడ్ స్కూల్ ఆవరణలో ఆయన అభినందించారు. హైదరాబాదులోని సంతోష్‌నగర్‌లో ఈనెల 20, 21 తేదీల్లో 12వ రాష్ట్ర స్థాయికి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ ఉంటాయని తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి జుల్ఫికర్ 30 కేజీల విభాగంలో, హఫ్సా 45 కేజీల విభాగంలో, ఆయేషా 39 కేజీల విభాగంలో, ఫహద్ 48 కేజీల విభాగంలో, గుల్ ఫిషా 47 కేజీల విభాగంలో, మహమ్మద్ అజహర్ 54 కేజీల విభాగంలో, ఖిజ్ర 50 కేజీల విభాగంలో, హుజేఫ్ షరీఫ్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేటజిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం సందర్భం గా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీ లు నిర్వహించారు. ఇందులో భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనం, ఇంటర్ విద్యార్థు లకు, నూతన విద్యా విధానంలో భారతీయ భాషల స్థానం మరియు డిగ్రీ విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంలో భారత దేశం యొక్క స్థానం అనే అంశాలపై వ్యాసరచనతో పాటు,8,9,10 తరగతుల విద్యార్థులకు భావాత్మక హిందీ పాటలు, హిందీభాషలో 30 పదాలు డిక్టేషన్ పోటీ లు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హిందీ ప్రచార సమి తి ప్రధాన కార్యదర్శి అమర్నా థ్ కాంబ్లే, సహా కార్యదర్శి సుఖ్ దేవ్ వివిధ పాఠశాల ల,కళాశాల ఉపాధ్యాయులు దీపక్ చిల్లాల్, మోనప్ప, హెచ్.నర్సింహా, రామకృష్ణ ఎడ్కే, అంబాదాస్, శశికళ, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలి

**- బస్తీ దవాఖానల్లో శుభ్రత, సేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**
**- సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశి ఇటిక్యాల లో గల బస్తీ దవాఖాన ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి కలెక్టర్ బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సకు వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, రోగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖాన లో అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా రక్తపరీక్షల గది, మందులు అందించే గది, ఇన్‌పేషెంట్ వార్డు, బెడ్లు, టాయిలెట్లు, వ్యాక్సినేషన్ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ ఎంతమంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూం లోని స్టాక్ వివరాలను స్వయంగా తనిఖీ చేసి, గడువు తేదీలు ముగిసిన మందులు వాడుకలో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్తీ దవాఖాన లోపలి మరియు బయట పరిసరాలను పరిశీలించి మరింత శుభ్రత పాటించాలనీ, సేకరించిన స్క్రాప్‌ను వెంటనే తొలగించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాంటి సేవలు అందితేనే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది చైతన్యపరచాలని కలెక్టర్ సూచించారు.బస్తీ దవాఖానాల ద్వారా అందించే వైద్య సేవలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, రోగం వచ్చిన తరువాత దవాఖాన చుట్టూ తిరుగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి నాయక్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ వర్కర్స్ ఛలో హైదరాబాద్‌కు తరలిరండి



**కోస్గి మేజర్ న్యూస్:** అతితక్కువ వేతనాలతో, ఎలాంటి ఉద్యోగ భద్రత లేని వెట్టిచాకిరీ చేస్తున్న కెజిబివి పాఠశాలలో పని చేస్తున్న కార్మికులు టీయుసిఐ ఆధ్వర్యంలో ఈనెల 22న ఛలో హైదరాబాద్ ముట్టడికి పిలుపు నిచ్చారు.కోస్గి కెజిబివి పాఠశాల కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని టీయుసిఐ కోస్గి కస్తూర్బా లో శుక్రవారం కరపత్రాలు విడుదల చేసినట్లు జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ నర్సిములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెజిబివి పాఠశాల కార్మికులు చాలీ చాలని వేతనాలతో పని చేస్తూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఏళ్ళ తరబడి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నారని గుర్తు చేశారు. నాడు ప్రతిపక్షం లొ ఉన్నటువంటి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికులను క్రమబద్దీకరించి, వేతనాలు పెంచుతాము అని ఆనాడు మాటఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్న వర్కర్స్ గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు పని చేస్తున్నాము అయినాపది, పదిహేను వేలకంటే ఎక్కువ వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు.కార్మిక సమస్యలపై అనేక విషయాలు అధికారులకు, ఎం ఎల్ ఏ, మంత్రులకు మోరపెట్టుకున్న లాభం లేదన్నారు. కార్మికులు గా మన సమస్యలను మనమే పోరాటాలు చేసి పరిస్కారం అయ్యే విదంగా ప్రభుత్వంతో పోరాడాలని అందులో భాగంగా అందరూ హైదరాబాద్ ఎస్‌పిడి కార్యాలయం కు తరలిరావలని అన్నారు ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు హనుమంతు, యశోద, రాధారాణి, సావిత్రమ్మ, అంజలమ్మ, భాగ్యమ్మ, రజిత, సాబేర, మంజుల, పారిజాత, తదితరులు పాల్గొన్నారు..

# వయోజనులకు అక్షరాస్యత కోసం నవభారత్ సాక్షరతా కార్యక్రమం (ఉల్లాస్)

### - ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా అమల్లోకి తెచ్చిన నవభారత్ సాక్షరత (ఉల్లాస్) పథకం లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం లింగాల హైస్కూల్లో మండలంలోని వివిధ గ్రామాల వివోటి, వివోయల్, వివోఎ, ఆయా గ్రామాల ఉపాధ్యాయులకు నవభారత్ సాక్షరతా కార్యక్రమం (ఉల్లాస్) మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ శిక్షణలో15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు డిజిటల్ విధానంలో ఉల్లాస్ యాప్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ చొప్పున ఏ విధంగా చదవడం రాయడం నేర్పించాలో వివరించారు. నిజజీవితంలో కావలసినటువంటి గణిత సమస్యలు ఇతర జీవన నైపుణ్యాలు మొదలైన అంశాలపై డిజిటల్ విధానంలో ఉల్లాస యాప్ ద్వారా సామాజిక బాధ్యతగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమము గూర్చి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వయోజనులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాక్షులైన వయోజన మహిళలకు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుట మనందరం సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉల్లాస్ కార్యక్రమం యొక్క లక్ష్యాలు, అభ్యసన కేంద్రం యొక్క నిర్వహణ, స్వచ్ఛంద సేవకులుగా వివోటి ల యొక్క ప్రేరణాత్మక బోధన, నిజజీవిత వినియోగస్థాయి ప్రాథమిక భాష గణిత నైపుణ్యాల బోధనపై రిసోర్స్ పర్సన్లు బాలంజనేయులు,శివ ప్రసాద్ అవగాహన కల్పించారు. ఉల్లాస్ అమలు విధానం గురించి ప్రతి గ్రామం నుంచి వివోఏలు నిర్వహించిన సర్వే ఆధారంగా అట్టి వివరాలను డిస్టలైజ్ చేయుటకు కావలసినటువంటి శిక్షణ సామర్థ్యాలను శిక్షణ పూర్వకంగా వివరించారు. అక్షర వికాసం మాడ్యూల్ బోధించవలసిన విధానాన్ని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిసిలు శంకర్ లాల్, లక్ష్మీకాంత్, రూప్ సింగ్, మండల మహిళా సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ రవి, కవిరామ్ మహారాజ్ రేణుక, సైదా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వస్త్ నారీ - సశక్తి పరివార్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం"స్వస్త్ నారీ–సశక్తి పరివార్ అభియాన్"పథకాన్ని మండల ఎంపీడీవో జయరాం నాయక్, డా.సౌమ్య,డా.శ్రావణ్‌కుమార్‌లు ప్రారంభించారు. జిల్లా డాక్టర్ సౌమ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ 88మంది రోగులకు కంటి పరీక్షలు,మొత్తంగా 129మంది రోగులకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈపథకం భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ, జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించడం జరిగిందని, వచ్చేనెల 2వ,తేదీ గాంధీ జయంతి వరకు, దేశవ్యాప్తంగా 75వేల మహిళలకు ప్రత్యేక సేవలు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండల పరిధిలోని మహిళలు, చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్యా నాయక్, వైద్య సిబ్బంది డాక్టర్ శ్రీజ, రాములు, బాలమ్మ, శ్రీనివాసులు, జయశీల, రాజరాజేశ్వరి, రాఘవేందర్, భవాని సింగ్, శరభలింగం, శ్రీనివాసులు, సువార్త, శారద, లక్ష్మీ దేవమ్మ, సంతోష, భాగ్యలక్ష్మి, జ్యోతి, వసుంధర, పుష్పలత, రాములమ్మ, రమాదేవి, కవిత పుష్పమ్మ, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22నాటి కేజీబీవీ ఉద్యోగుల ధర్నా విజయవంతం చేయండి

### - టీయుసిఐ నాయకులు నర్సింహ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** హైద్రాబాద్‌లో ఈ నెల 22న కేజిబివి ఉద్యోగులను పర్మినెంట్ యాలని చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టియుటిఐసి నాయకులు బి.నర్సింహ కోరారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న కేజీబీవీ దగ్గరచలో ఎస్‌పిడి కరపత్రాలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూకేజీబీవీలలో పనిచేస్తున్న వర్కర్లను, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మొత్తాన్ని పర్మనెంట్ చేయాలని, వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాటియిటి చట్టాలు అమలు చేయాలనికోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లందరూ కదిలి రావాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియే షన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ ఉపాధ్యక్షులు బి నరసింహ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ, కేజీబీవీ యూని యన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, అంకమ్మ, రుక్కమ్మ, బాలమణి, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు మంజూరు

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో రైతులకు సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు మంజూరైనట్లు వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు ఎస్సీ ఎస్టీ మహిళ జిల్లా సన్నకారు రైతులకు 50% సబ్సిడీ పైన పెద్ద కారు రైతులకు 40 శాతం సబ్సిడీ పైన అందజేయలినట్లు తెలిపారు బ్యాటరీ పవర్ ఆపరేటర్ ప్రేయర్ రోటవేటర్స్ కల్టివేటర్ తదితర 57 రకాల పరికరాలు మంజూరైనట్లు తెలిపారు రైతులు దరఖాస్తు ఫారం రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ బ్యాంకు పాస్ పుస్తకం డాక్టర్ ఆర్ సి ధృవపత్రాలతో లేదా వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారుల ఎంపిక తర్వాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున డిడి తీయవలసి ఉంటుందని తెలిపారు

# ప్రజా సమస్యల పోరాటానికి ముందుండాలి

## - ఎన్.హెచ్.పి.ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటానికి ఎప్పుడు ముందుండాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు హరిత హెూటల్ నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటానికి కృషి చేయాలని,రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు యువత కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు అందక పేదవర్గాలకు అన్యాయం జరుగుతోందని, అలాంటి వారికి ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాల్లో భాగంగా గ్రామ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాటం చేయడం జరిగిందని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. ఓటు చైతన్య యాత్ర ద్వారా ప్రజలకు రాజ్యాధికారంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఆత్మగౌరవ పాదయాత్ర ద్వారా పెద్దఎత్తున నియోజకవర్గంలో పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరిచామని తెలిపారు. జిల్లాలో సీడ్ మాఫియా ద్వారా విత్తనపత్తి రైతులు అన్యాయానికి గురవుతున్న సందర్భంలో నడిగడ్డలో ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని,అట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి సమస్యను పరిష్కరిస్తూ రాబోయే రోజుల్లో కూడా రైతులకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రధానంగా నెలకొన్న విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ వివిధ సమస్యలపై పోరాటం చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ఇప్పటిదాకా గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశామని, 15 గ్రామాలలోని ఆయా పాఠశాలలో కనీస అవసరాలైన ప్రహరీ గోడలు, తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యార్థులకు ఎల్ఈడీ (ప్రొజెక్టర్స్) వంటి వివిధ విద్యా మరియు సేవా కార్యక్రమాలు చేపట్టి నడిగడ్డ హక్కుల పోరాట సమితిఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అలగే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయంపై అనేక రకాలుగా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ ధర్నాలు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాటసమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న, మల్దకల్, గట్టు, ధరూర్ మండలాల అధ్యక్షులు విష్ణు,బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు మునెప్ప, అడివి ఆంజనేయులు,ఆంజనేయులు, మల్దకల్, దయాకర్, నజూముల్లా, మండల కార్యదర్శులు ఉప్పరి కృష్ణ, రాము, కేటిదొడ్డి మండల నాయకులు విజయ్ కుమార్, నాయకులు సుభాష్, సామియేల్, స్వామి, రంగస్వామి, సుదర్శన్, గోపాల్, రామకృష్ణ, మీసాల కిష్టన్న, బలిజ రాజు, ఆంజనేయులు, సర్వేష్, చిన్న రాముడు, భూపతి నాయుడు, నరసింహ, వన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్లను త్వరగా రిపేర్ చేయించి ప్రజల దాహార్తి తీర్చండి

## - బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో త్రాగునీటి సమస్యలను పరిష్కారం చేయాలని బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో మున్సిపల్‌కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలో మొత్తం 9 ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌లు ఉండగా అందులో రెండు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతా7 త్వరగా రిపేర్ చేసి పట్టణవాసులకు నీటి దాహాన్ని త్వరగా తీర్చాలి అన్నారు మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు. గత ప్రభుత్వం టెండర్ లైన, అగ్రిమెంట్ అయిన వర్కులు కూడా మొదలు పెట్టలేదు. గత ప్రభుత్వంలోనే రోడ్ వెడల్పులో దాదాపు 140 ఇండ్లు తొలగించడం జరిగింది, కానీ ఒకటి రెండు ఇండ్ల కోసం ఒకసైడ్ బీటిరోడ్‌ని, ఆపడంవలన ప్రజలుతీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు దీనికినిధులు ఉండికూడా ఎందుకు పనులు చేయలేకపోతు న్నారు వనపర్తి రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి పిజెపి కాలువ పక్కల స్థలం గత ప్రభుత్వం కేటాయించిన ఇప్పటిదాకా మీరు నిర్వాహకులకు మీరు ఎందుకు ప్లాట్లు ఇవ్వడం లేదు అని అన్నారు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో చెత్త చెదారం తొలగించి వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం మాజీ కౌన్సిలర్ పార్వతి శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ ఎండీ మాజీద్ సొప్పరి బీచుపల్లి ,శేఖర్ గౌడ్, మేకల ఎల్లయ్య, సాయిరెడ్డి, శాంతన్న, ద్యరంగుల శ్రీను, వీరబోజాచారి, సంతోష్, యాదగిరి గౌడ్, వేణు, బస్వరాజ్ గౌడ్, సంబు రాము, సహదేవుడు, సంబు ప్రకాష్, వసంత్, ఎర్రం సిద్దు, మన్యం,నరేష్, వెంకటేష్, అకిల్ చారి, బీసన్న, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలో ఈఎన్‌టి రోగులకు వైద్య పరీక్షలు

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్.** మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానా లో మహిళా ఆరోగ్య భరోసా స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి చెవి, ముక్కు, గొంతు సమస్యతో వచ్చిన 120 మంది రోగులకు ఈ ఎన్ టి వైద్యులు రామకృష్ణ వైద్య పరీక్షలు చేశారు.వీరిలో 20 మంది రోగులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శిరీష, వైద్య సిబ్బంది, ఆర్.బి.ఎస్.కె సిబ్బంది తోపాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## న్యాయవాదులపై దాడి చేయడం సరికాదు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఆవరణలో కక్షిదారులతో మాట్లాడుతున్న న్యాయవాదులపై కక్షిదారులు దాడి చేయడం సరికాదని కల్వకుర్తిబార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం, పోలీసులు ఉదాసీ నత ఆసరా చేసుకుని ప్రతిరోజు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై దాడి చేయడం నిత్య కృత్యంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులు రక్షణ లేకుండా భయాందోళనలతో తమ వృత్తిని కొనసాగిస్తున్నట్లు న్యాయవాదులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలుపరచాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించి కోర్టుముందు నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె, నరేందర్ రెడ్డి, న్యాయవాదులు వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ, ఎస్, మల్లేష్, కే, వెంకటరమణ, ఎముక జంగయ్య, ఏ, రామ్ గోపాల్, నాగరాజు, శివకుమార్, నాగరాజు, ప్రశాంత్, శివకుమార్, నరేందర్, కే, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

### -పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెకానిక్ గోవిందు, రమేష్ నాయక్, మంత్ర నాయక్, రవి గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, రాయపురం వీరేష్,డి శేఖర్ నాయుడు, అంజి ,తిమ్మప్ప కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ హైస్కూల్‌లో ముందస్తు ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామ పరిధి దగ్గర లాల్ కోట క్రాస్ రోడ్ వద్ద ఉన్న గౌతమ్ మోడల్ హైస్కూల్ లో శుక్రవారం రోజు బతుకమ్మ తో కలకల్లాడింది ముందస్తుగా వహించిన బతుకమ్మ సంబరాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు సంతోషంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగు పూలతో చూడచక్కగా సుజనాత్మకతో ప్రత్యేకమైన బతుకమ్మను చేసే ప్రదర్శించినారు. పూలతో చేసినబతుకమ్మలను అందరి దృష్టిని ఆకర్షించినవి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో ఉత్సవనీ మరింత అందంగా బొడ్డెమాలతో ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తోటి ఉపాధ్యాయులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు బతుకమ్మ పూలవలె మన అందరి జీవితాలు సౌందర్యంతో ఆనందంతో కలకల్లాడాలని తెలిపారు. సాంప్రదాయాలను సజీవంగా ఉంచి వాటి విలువలను తరతరాలకు పంచడంలో విద్యార్థులు ముందుండాలని ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాల కరస్పాండంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి. ప్రిన్సిపాల్ రాధికా. ఉపాధ్యాబృందం.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల ఉత్పత్తితో రైతుల ఆదాయం పెంచుకోవచ్చు



**కోస్గి మేజర్ న్యూస్:** నూనె గింజల ఉత్పత్తితో రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చునని జిల్లా వ్యవసాయ 2శాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నూనె ఉత్పతుల సమైక్య పథకం క్రింద ప్రస్తుత సీజన్‌లో వేరుశనగ విత్తనాలు %-%జీజేజి-32 రకంను రైతులకు బంగినపల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్ పి ఓ), కోస్గి ద్వారా 100% సబ్సిడీపై పంపిణీ చేయబడుతుందని ఆయన అన్నారు. ఈసందర్భంగా కోస్గి మండలంలో సుమారు 1000 ఎకరాలలో వేరుశనగ సాగు కొరకు విత్తనాల పంపిణీ జరుగుచున్నది. విత్తనాల పంపిణీ బంగినపల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) సభ్య రైతులకు మాత్రమే జరుగుతుందని అన్నారు.జీజేజి-32 రకం అధిక దిగుబడులు ఇచ్చే, వర్షాధార పంటలకు అనుకూలమైన, పెద్ద గింజలతో కూడిన విత్తనం. ఈ రకంలో ఎక్కువ నూనె శాతం, వ్యాధులపై నిరోధకత, సమానంగా పండే లక్షణాలు కలిగి, తెలంగాణ వాతావరణ పరిస్థితులకు అత్యంత అనువైనదని అన్నారు. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తి పెంపు, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం మరియు రైతుల ఆదాయాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.రైతులు ఎఫ్‌పిఓ ద్వారా విత్తనాలను పొంది పంట నిర్వహణ, అధిక దిగుబడులు సాధించడానికి వ్యవసాయశాఖ సిబ్బంది సాంకేతిక సలహాలు అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ వార్ల విజయ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, రఘుపతి రెడ్డి, ఎఫ్‌పీఓ చైర్మన్ వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్లు మరియు రైతులు పాల్గొన్నరు.

# గద్వాల బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**గద్వాల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,సింగిల్ విండో డైరెక్టర్లు ముఖ్య నాయకులు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లోకి చేరారు. పార్టీ కండువా కప్పుకున్న వారిలో మాజీ సర్పంచులు ప్రతాప్, ధర్మారావు, ఈరన్న, కేబి. ఆంజనేయులు, లక్ష్మన్న, హనుమంతు, ఆంజనేయులు, హనుమంతు, మాజీ ఎంపీటీసీలు లక్ష్మీరెడ్డి, హనుమంతు, ఆంజనేయులు హనుమంతు, అదే విధంగా,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.కె.రంగన్న ,సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు మంత్ర నాయక్,రమేష్, నాయకులు మెకానిక్ గోవిందు,రవి,మరియు ముఖ్య నాయకులు తదితరులు బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు.. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,రాయపురం వీరేష్, డి.శేఖర్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, శ్రీ రాములు,అంజి,కంగారు తిమ్మప్ప,మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సదుర్ల బుచ్చన్న దాతృత్వం

- లక్ష్మీపల్లి విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ
- పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి
- ఇంచార్జి హెచ్ యం లయన్ అశ్విని చంద్రశేఖర్

**మహబూబ్నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ కోరారు. మహబూబ్ నగర్ కు చెందిన వ్యాపార వేత్త , నందిని మొబైల్స్ అధినేత, న్యాయవాది సదుర్ల బుచ్చన్న శుక్రవారం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజన వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన స్టీల్ ప్లేట్ల ను ప్రదానం చేసిన సామాజిక సేవా కార్యకర్త సదుర్ల బుచ్చన్న ను అభినందించారు. దాతృత్వ కార్యక్రమాల్లో భాగంగా సమాజంలో పేదరికాన్ని, వెనుకబాటు తనాన్ని తగ్గించ డానికి బుచ్చన్న చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. పేద విద్యార్థులకు బుచ్చన్న తనదైన శైలిలో సేవలు అందించడం సంతోషదాయకం అన్నారు. దాత సదుర్ల బుచ్చన్న మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సామాజిక సేవా కార్యకర్త, నందిని మొబైల్స్ అధినేత, స్టీల్ ప్లేట్ల దాత సదుర్ల బుచ్చన్న, వేణుగోపాల్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కె.



మురళీ ధర్, అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, ఆత్ర ఖాద్రి, కావాలి సుజాత,కమల్ రాజ్, మదన్ మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కోడేరు, మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి యొక్క బామ్మర్ది పసుపుల గ్రామానికి చెందిన చల్లా రాజు మోహన్ రెడ్డి గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో గల వారి స్వగృహం వద్ద వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పింఛన్ కోసం ఆవేదనలో ఒంటరి మహిళ - ఆదిరాల గ్రామానికి చెందిన బాలమణి వేదన



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆదిరాల గ్రామానికి చెందిన బాలమణికి పింఛన్ రాకపోవడం తో జీవనం కష్టమైపోయింది. కూతురిని పోషించుకో వడమే భారంగా మారింది. అధికారులు దరఖాస్తులు తీసుకుం టున్నారు తప్ప ఎవరూనా సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు భర్త లేకపోవడంతో కుటుంబానికి ఏకైక ఆధారం పింఛన్ మాత్రమేనని, కానీ అది కూడా లభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని కన్నీటి పర్యంతమవుతున్నారు. కూతురిని చదివించుకోవడమే కాకుండా, ఆహారం, వైద్య ఖర్చులు భరించడం అసాధ్యమవుతోందని తెలిపారు. గ్రామస్తులు కూడా బాలమణి పరిస్థితిని గమనిస్తూ, ప్రభుత్వం నిజంగా పేదల కోసం ఉందంటే ఇలాంటి వారికి ముందుగానే సాయం అందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. స్థానిక ప్రజలు అధికారులు హృదయపూర్వకంగా స్పందించి పింఛన్ తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా బాలమణి నా సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు గమనిస్తారని నమ్ముతున్నాను. వెంటనే పింఛన్ మంజూరు చేసి నాకు, నా కూతురికి ఊరట కలిగించాలని కోరుకుంటున్నాను అని విజ్ఞప్తి చేశారు.

## ఉమామహేశ్వరంలో నిత్య అన్నదానానికి దాతల విరాళం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పాలెం గ్రామానికి చెందిన మర్యాద హరీష్ రెడ్డి ధర్మపత్ని కల్పన దంపతులు వారి కుటుంబసభ్యులు అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి రోజు నిర్వహించే నిత్యాన్నదానానికి తమవంతుగా 25000 ఇరవై ఐదువేల రూపాయలు విరాళం ఆలయ సిబ్బందికి అందించా రు, వారికి వారి కుటుంబ సభ్యులకు దేవాలయ ఛైర్మన్ బీరం మాధవ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారికి వారి కుటుంబానికి శ్రీ ఉమామ హేశ్వర స్వామికి ఆశీర్వాదం ఉండాలని ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు పవన్ కుమార్, దేవాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి : శ్రీవాణి హై స్కూల్



**మరికల్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు సాధ్యమైనంత మేరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని కోరుతూ శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు ర్యాలీతో పాటు శ్లోకాల పక్కలతో అవగాహన కార్యక్రమనిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల మానవులకు, జంతువులకు ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. పట్టణంలో వివిధ దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పేపర్, జూట్స్ కవర్లను వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు హెచ్ఎం వినీతమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా కారులకు దుస్తులు అందజేసిన పూర్వ విద్యార్థులు



**మద్దూరు మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు ఖోఖో క్రీడాకారులకు 20 మందికి క్రీడాకారులకు 2018- 19 బ్యాచ్‌కు చెందిన పూర్వ, 10వ తరగతి విద్యార్థులు మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగంపల్లి గ్రామ యువత చదివిన పాఠశాల విద్యార్థులకు సహాయము చేయాలని 20 మంది క్రీడాకారులకు దుస్తులను అందజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం సవిత మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు అనంతరం క్రీడా దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటప్ప బాలాజీ రఘు ఉపాధ్యాయ బృందం నాంపల్లి యూత్ అధ్యక్షులు డి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదనాన్ని సందర్శించిన న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర తేదీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర సదనాన్ని, జువైనల్ జస్టిస్ కోర్టును సందర్శించారు. భోజనం, నీరు, వసతి సౌకర్యాలు పరిశీలించి, న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మమతా రెడ్డి, జేజే బీ మెంబర్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి - వీసీజిఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవన్‌లో నిర్వహించిన సమావేశంలో 2025 -26వ సంవత్సరంలో జరుగు వివిధ క్రీడా పోటీలకు సంబంధించిన స్పోర్ట్స్ క్యాలెండర్ ను ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు.వీసీ మాట్లాడుతూ 25 విభాగాలలో నైపుణ్యత కలిగిన విద్యార్థులను పారదర్శకంగా ఎన్నుకొని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని, అకాడమిక్స్ తో పాటు, క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించి మానసిక చురుకుదనాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు ,అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ కే ప్రవీణ ,ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు ,ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 20న కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఈనెల 20న శనివారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని జెపి నగర్ జూనియర్ కళాశాలలో రూ 43 లక్షల నిధులు, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.9 లక్షల నిధులు, ఎన్జీవోస్ కాలనీలో రూ 20 లక్షలతో సీసీ రోడ్ పనులు ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు, అదేవిధంగా మోడల్‌డిగ్రీ కళాశాలలోనిర్వహించే బతుకమ్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతారని పేర్కొన్నారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయానికి ఉదయం 10:30 కు హాజరు కావాలని కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## అసత్య ప్రచారంపై నిగ్గు తేల్చండి - ఎస్పికి విఎచ్‌పి రాష్ట్ర ప్రచారక్ బాల స్వామి వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తన పై వచ్చిన అసత్య ప్రచారం పై విచారణ జరిపి అసలైన దోషులను పట్టుకోవాలని శుక్రవారం విఎచ్‌పి రాష్ట్ర ప్రచారక్ పి.బాలస్వామి నారాయణ పేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సోషల్ మీడియాలో మహ బూబ్ నగర్ ఎంపీపై నేను ట్రోలింగ్ చేసినట్లు ఆరోపణ లు రావడంతో వెంటనే హైద రాబాద్ నుంచి వచ్చి నారా యణపేట జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశానని తెలిపారు.

## గాంధీ చౌక్‌లో సబ్ పోస్ట్ ఆఫీస్‌ను పున: ప్రారంభించాలి : జిటి శ్యామ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ గాంధీ చౌక్ లోని సబ్ పోస్ట్ ఆఫీస్ గత 58 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ వచ్చింది. ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి రాత్రికి రాత్రి ప్రజాభిప్రాయం లేకుండా తరలించారని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్ అన్నారు. గాంధీచౌక్, పాతకోట, హరిజనవాడ, గాంధీనగర్, చాకలి వీధి, బ్రాహ్మణ వీధి, పాత బజార్ చిట్యాల పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, చిన్న వ్యాపారులు, రైతులు పోస్టల్ సేవలపై ఆధారపడి ఉన్నారు. కాబట్టి ప్రజల తరఫున అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్ వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ గారిని సంప్రదించి సబ్ పోస్ట్ ఆఫీస్ ను తిరిగి గాంధీ చౌక్ లో పునరుద్ధరించమని విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సూగూరు కదిరె చంద్రకాంత్ 19,000/- వేలరూపాయలు బచ్చిగారి స్వామి. 14,500/- రూపాయలు. బజారి శ్రీనివాసులు 34,000/- వేలరూపాయలు. ఆదెం బాలకృష్ణ 16,000/- వేల రూపాయలు కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న వారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ నరసింహానాయుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చన్న, రామ లక్ష్మణ్, మందగిరి రాముడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలయ్య, షణ్ముఖి, హరిజన్ కురుమన్న, హరిజన్ సత్తి, కుమ్మరి శివ, నర్సోజీ, దోల బలరాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హిమబిందు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండలం నూతన ఎస్సైగా హిమబిందు బాధ్యతలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ శాంతిభద్రతలు అందించడానికి తప్పక కృషి చేస్తానని తెలియజేశారు. మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపరాదని ఆమె ప్రజలకు సూచించారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్‌కి ఫోన్ చేసి ఓటీపీలను చెప్పమని అడిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనుమానం వచ్చిన యెడల పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయాలని వారు అన్నారు. చట్టరీత్యా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ హిమబిందు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
శనివారం
20 సెప్టెంబర్ 2025

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఎస్ఏ ఇంగ్లీష్‌గా పదోన్నతి పొందిన పి. బాలరాజుకి మక్తల్ ఎంపీపీఎస్ ఎస్సీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు హాజరయ్యారు. బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా ప్రేమించి, వారి మాటలను పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులను అనుసరించి వారు చెప్పే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు టి.నర్సింలు, ఎం.కిష్టప్ప, పి.నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. బాలరాజు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు వివేకానంద మాట్లాడుతూ బాలరాజు ఆత్మీయత, మృదు స్వభావం, క్రమశిక్షణ, అంకితభావం, వినయ విధేయతలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి బాలరాజు సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా తమకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ వీడ్కోలు సభలో పాఠశాల చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు వనజ, రజని, అక్షయ, స్నేహితులు నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి చౌహాన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీ ల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయనీ జోగులాంబ జోన్ డిఐజి.ఎల్ఎస్.చౌహాన్ తనిఖీ చేశారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్స్ లేకుండా చూడాలనీ, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని,పోలీసులు నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలనీ ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా కోస్గి సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ నిర్వహించారు. కోస్గి పోలీస్ స్టేషన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనం తరం సర్కిల్ ఆఫీస్ రికార్డుల ను పరిశీలించారు.మద్దూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిఐజికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంత రం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు.పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని వారి సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని సూచించారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించి, నేరం చేసిన వ్యక్తులకు కచ్చితంగా శిక్ష పడుతుందని ప్రజలకు భద్రత భరోసా కల్పించాలని అన్నారు. జిల్లా పరిధిలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పి స్తూ, ఎక్కువగా రోడ్డు ప్రమా దాలు జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి అక్కడ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల ని అధికారులకు తెలిపారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,సి ఐ లు శివశంకర్, సైదులు, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, రాముడు, నరేష్, పురుషోత్తం, సునీత, తది తరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 19 ఫుట్బాల్

**మహబూబ్‌నగర్ క్రీడలు మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలల క్రీడల్లో భాగంగా ఈ నెల నుండి 26 వరకు జనగామ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడలకు గాను ఉమ్మడి జిల్లా బాలురకు 21న సెలక్షన్స్ నిర్వహించబడునని జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి డా శారద శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాక్రీడాకారులు 21న ఉదయము ఎనిమిది గంటలకు డివైస్ఓ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్న గర్‌లో బోనఫైడ్, ఆధార్ కార్డ్ మరియు టెన్త్ క్లాస్ మెమో జిరాక్స్‌తో పాటు మూడు ఎలిజిబిటి ఫార్మ్ తనవెంట తీసిలుకురావాలన్నారు. క్రింది నెంబర్‌కి రిపోర్ట్ చేయగలరు. పూరి వివరాలకు పిడిభాను ప్రసాద్ 9396439663 చరవాణికి సంప్రదించాలన్నారు.

# రబీసీజన్ వరి దాన్యమును నిర్ణీత గడువులోగా ఎఫ్‌సిఐకి అందించాలి

### - మిల్లు యజమానులకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రబీ సీజన్ 2024-25 ధాన్యం నిర్ణీత గడువుగా సేకరణ - కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను నిర్ణీత గడువులో ఎఫ్.సి.ఐకి అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, సురక్షరైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను వేగవంతం చేయాలని ఆయన మిల్లర్లకు సూచించారు. వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లింగ్ మరియు సీఎంఆర్ డెలివరీ అనేది ఒక కీలకమైన దశ అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించాలని ఆయన ఆదేశించారు. ఈప్రక్రియలో జాప్యం జరిగితేప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. సకాలంలో సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే మిల్లర్లు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, మరియు ఇప్పటివరకు డెలివరీ చేసిన బియ్యం వివరాలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిప్యూటీ మేనేజర్ జగన్‌మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ సైతం పాల్గొన్నారు. ధాన్యం సేకరణ మరియు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంలో వారి పాత్ర ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ వివరించారు. సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ డెలివరీలలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మరియు రైస్ మిల్లర్ల మధ్య సమన్వయం చాలా అవసరమని, దీనివల్ల సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నవంబర్ 2న హైదరాబాద్‌లో జరుగుతున్న మాలల రణభేరి మహా సభను జయప్రదం చేయండి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో మాల మానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అధ్యర్యంలో మాలల రణభేరి మహాసభ కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్లను సరిచేయాలని అంతవరకు ఎలాంటి ఉద్యోగా నియమకాలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్టీసీ ఉద్యోగాలలో 1747 పోస్టులలో ఎస్సీలకు 118 పోస్టులు కేటాయించింది. అందులో మాదిగలకు 90 పోస్టులు కేటాయించి మాలలకు కేవలం 28 పోస్టులు మాత్రమే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. ఇలా రోస్టర్ పాయింట్లలో 16 రోస్టర్ పాయింట్ కేటాయించకుండా 22వ రోస్టర్ పాయింట్ కేటించడం వలన వేల సంఖ్యలో మాలలు ఉద్యోగాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాల సమాజాన్ని కోరారు. నవంబర్ 2న హైదరాబాదులో జరిగే మాలల రణభేరి సభకు మాలలు వేలాదిగా తరలివచ్చి హైదరాబాదులో దిగ్బంధం చేసిమాలలకు జరుగుతున్న అన్యాయాన్ని,నష్టాన్ని ప్రభుత్వానికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర యుజన అధ్యక్షుడు వి. సుధాకర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.రమేష్ కుమార్, వనపర్తి మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి రవి, వనపర్తి మండల అధ్యక్షుడు విజయ్, రమేష్,నాగరాజు, శివ, బీజ్జా వెంకటేష్, చిన్న దాస్, పెద్ద దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పిలుపు




**వనపర్తిప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థిక మిగులు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య సూచించారు. స్వచ్ఛత హి సేవా - 2025 లో భాగంగ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక నల్ల చెరువు ట్యాంక్ బండ్ పరిసరాల్లో స్వాచ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడిపొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంవల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు. అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో పిడిఆర్‌డిఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయం లీడ్ అధికారి సాయి కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి సిఐ కార్యాలయాన్ని సందర్శించిన జోగులాంబ జోన్- 7 డిజిపి ఎల్ ఎస్ చౌహాన్



**కోస్గి మేజర్‌న్యూస్:** పోలీసులు ప్రజలతో మమేకమై విధుల నిర్వహణ చేయాలని, నేరాలను అరికట్టడంలో పోలీసుల పాత్ర ప్రధానంగా ఉండలని జోగులాంబ జోన్ 7 డిజిపి ఎల్ ఎస్ చౌహాన్ అన్నారు.శుక్రవారం కోస్గి సర్కిల్ కార్యాలయంను సందర్శించిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్స్ లేకుండా చూడాలని సీఐకి ఆదేశించారు. నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, పోలీసులు నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకు ముందు కోస్గిసర్కిల్, పోలీస్ స్టేషన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని కష్టపడి బాగా పనిచేయలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య,సిఐ సైదులు, ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## సమాజానికి భరోసా కల్పించాలి

### - సీఐడీ ఎస్పీ అనన్య



**పాలమూరు మేజర్ న్యూస్:** మహిళలు పిల్లల భద్రతతో పాటు సమాజానికి రక్షణ భద్రత కల్పించేందుకు కృషి చేయాలని సిఐడిఎస్పి అనోన్య అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో భరోసా, షిటీమ్, ఏహెచ్‌టీ యూ(ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), కళాబృందం సభ్యులతో సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాల, కళాశాల, బహిరంగ ప్రదేశాలు, గ్రామాలు, సున్నితమైన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. మైనర్ డ్రైవింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, గృహహింస, మహిళలపై దాడులు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలను అరికట్టడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తల్లిదండ్రులు, యువతకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, చట్టపరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి సభ్యుడుసమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకతతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీఎన్ బీరత్నం, డిఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, సీఐలు లక్మన్, శ్రీనివాసులు, మగ్దూమ్ అలీ, ఎస్సైలు, భరోసా, షి టీమ్, ఏహెచ్‌టియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్యాన్సర్ క్లినిక్ సేవలు

### - సూపర్డెంట్ డాక్టర్ రంగా అజ్మీర



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వజనరల్ ఆసుపత్రిలో క్యాన్సర్ క్లినికల్‌సేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా అన్నారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ క్లినిక్ ను ప్రారంభించి మాట్లాడుతూ క్యాన్సర్ రోగులందరూ ఉచిత కీమోథెరపీ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఇద్దరు క్యాన్సర్ రోగులకు కీమోథెరపీ చికిత్స చేసి ఔషధాలు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ %�డ% హెచ్.ఓ.డి డాక్టర్ అమరావతి, మెడిసిన్ అసోసియేట్స్ డాక్టర్ బాలా శ్రీనివాస్, స్వప్న, ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్ గౌస్ , డాక్టర్ రాహుల్ (రేడియోథెరపిస్ట్ %�డ% మహబూబ్‌నగర్ కోఆర్డినేటర్) పాల్గొన్నారు.

## హైదారాబాద్‌కు లంబాడి నాయకులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** లంబాడీల రిజర్వేషన్ ఎత్తివేయాలని కోర్టులో కేసు నమోదుచేసి లంబాడీలపై విషప్రచారం చేస్తున్న గోండు,కోయ నాయకులు సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులకు వ్యతిరేకంగా లంబాడి ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన లంబాడి"ఆత్మ గౌరవ సభకు"మండలం నుండి లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. సభకు హాజరైన వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, నాయకులు శంకర్ నాయక్,సంతోష్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్,చందు నాయక్, నీల్య నాయక్,రాజు నాయక్,తులసి రామ్ నాయక్,రవి నాయక్,చందు నాయక్,ప్రేమ్ కుమార్ నాయక్, రమేష్ నాయక్, వినోద్ నాయక్,మంగ్య నాయక్,తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి పోటీల-విజేత పాఠశాలలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ఎంఈఓ నాగ్యా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అండర్14, అండర్17 విభాగాలలో వాలీబాల్, ఖోఖో ,కబడి పోటీలను నిర్వహించగా, కబడ్డీ క్రీడలో,అండర్17లో బాలికలు యన్మన్ గండ్ల, బాలురు కారుకొండ, అండర్14లో బాలురు కారుకొండ, బాలికలు యన్మన్ గండ్ల.ఖోఖో క్రీడలో అండర్17లో బాలికలు నవాబుపేట్, బాలురు కూచూర్, అండర్14లో బాలికలు ఇప్పటూర్, బాలురు ఇప్పటూరు. వాలీబాల్ క్రీడలో అండర్17లో బాలికలు యన్మన్ కండ్ల,బాలురు నవాబుపేట, అండర్14లో బాలురు నవాబుపేట పాఠశాలలో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నట్లు ఎంఈఓ నాగ్యా నాయక్ తెలిపారు.

## ఊట్కూర్‌లో బీ.ఎల్.ఓల శిక్షణా శిబిరం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** ఊట్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీ.ఎల్.ఓలు) ఓటర్ జాబితాలపై శిక్షణా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శిక్షణా శిబిరానికి తహసీల్దార్ చింత రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ఓటర్ జాబితాలు ఎన్నికల నిర్వహణలో కీలకం. ప్రతి బీ.ఎల్.ఓ తమ పరిధిలోని ఓటర్లను కచ్చితంగా నమోదు చేసి, ఎటువంటి తప్పులు లేకుండా జాబితాలను సిద్ధం చేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు కావడం నిర్ధారించాలి. ఎవరూ మినహాయింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. అలాగే ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, కొత్తగా ఓటర్ అవుతున్న యువతను నమోదు చేయడం, చిరునామా మారిన వారు లేదా మృతుల వివరాలు సవరించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. "రాబోయే ఎన్నికల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని తహసీల్దార్ ఆదేశించారు. శిక్షణా శిబిరంలో బీ.ఎల్.ఓలకు ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందించారు. ఓటర్ స్లిప్ పంపిణీ విధానం, జాబితా పరిశీలన, సవరణలు, ఫారంల వినియోగం, డేటా ఎంట్రీలో జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో బిఎల్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ర్యాలీ నిరసన




**పాలమూరు మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ పట్టణంలో న్యాయవాది సాయికుమార్ పై జరిగిన హత్యాయత్నానికి శుక్రవారం మహబూబ్ నగర్‌లో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి తెలంగాణ చౌర్ రస్తా వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు.నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తున్న సాయి కుమార్ పై దాడికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని నినదించారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదులపై జరుగుతున్న దాడులను సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలని,దాడి చేసిన దుండగులను పోలీసులు అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి, జాకీర్,మహిళా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షిస్తున్న న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

## డీజిల్ లేక మూల పడ్డ పంచాయతీ ట్రాక్టర్

### - మల్దకల్ మండలంలో ఆయా గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



**మల్దకల్ మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ గ్రామానికి చెత్త ట్రాక్టర్లను అందించి గ్రామాలలో పరిశుద్ధ పనులు చేపట్టి గ్రామాలు అందంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంది. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ పనులు కొనసాగడం లేదు. చెత్త డాక్టర్లకు డిజిల్ కొరత ఉండడంతో అవి కూడా నడవడం లేదు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత 20 రోజుల నుంచి చెత్త ట్రాక్టర్ నడవపోవడంతో ఎక్కడ చెత్త అక్కడనే ఉండడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. కనీసం ట్రాక్టర్‌కు డీజిల్ పోయించుకోలేని స్థితిలో గ్రామపంచాయతీ ఉండడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేస్తే గ్రామాలలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు అన్నారు. రాత్రిపూట వీధి దీపాలు వెలగకపోవడంతో అంధకారంలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రధాన వీధుల్లో మురికి కాలువలు ఎప్పటికప్పుడు తీయకపోవడంతో దోమలతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల అధికారులు స్పందించి మల్దకల్ మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో నేలకొన్న పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించి వీధి దీపాలు వేయించి మురికి కాలువలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** విజన్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి, మహిళా శాఖ సంయుక్తంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు బాల్యవివాహాల నుండి విముక్తులైన పిల్లలు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల పిల్లలకు కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, కెరీర్ పరమైన నష్టాలు వివరించారు. బాల్యవివాహం కారణంగా కుటుంబభారం, పోషణ భారాలు, వ్యక్తిగత ఇబ్బందులు పెరిగే పరిస్థితులు ఎలా ఉంటాయో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరిష్మా (బాలల రక్షణ అధికారి) గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజన్ సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్, ఏవిఏ నరేష్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్లు అశోక్, రమేష్, శైలజ, స్వప్న నిర్వహించారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 10 మంది బాల్యవివాహాల నుండి విముక్తులైన బాలలు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## అనుమతి లేనిది ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### - ఇసుక ట్రాక్టర్ పట్టివేత - తహాసిల్దార్‌కు అప్పగింత



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండలపరిధి లోని తిరుమలాపూర్ గ్రామ శివారులోని ఊక చెట్టు వాగు నుంచి గ్రామానికి చెందిన ఎండి అనిష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ టీఎస్ 06 ఎఫ్ఎఫ్ 8878 గల ట్రాక్టర్‌తో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే చిన్నచింతకుంట ఎస్సై ఓబుల్ రెడ్డి పట్టుకొని కౌకుంట్ల మండల తాసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ సుందర్ రాజ్ కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు చిన్నచింతకుంట మండలంలోని ఏలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఓబుల్ రెడ్డి హెచ్చరించారు

## జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

**- సరితా తిరుపతయ్యకు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ**



**గద్వాల్ మేజర్ న్యూస్:** అలంపూర్ మహా క్షేత్రంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్చార్జి సరిత తిరుపతయ్యకు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మరియు దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, కార్య నిర్వాహక అధికారి దీప్తి ప్రత్యేక ఆహ్వానం పలికారు. జోగులాంబ అమ్మవారి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా జరిగే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని అందుకు గాను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి, పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారనీ, 22.9.2025 నుంచి 02.10.2025 వరకు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం అలంపూర్‌లో జరిగే తుంగభద్ర నదిహారతి, తెప్పోత్సవం, లాంటి దైవ కార్యక్రమములలో హాజరుకావాలని శుక్రవారం సరితా తిరుపతయ్యకు దేవాలయ కమిటీ సభ్యులు గౌరవ ఆహ్వానం పలికారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తమైన ఐజ మున్సిపల్ అధికారులు



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని మున్సిపల్ అధికారులు శుక్రవారం రోజున వీధి వీధినా చిత్త క్లీనింగ్ తో పాటు బ్లీచింగ్ పౌడర్ ను మున్సిపల్ కమిషనర్ సైదులు దగ్గరుండి మరి పిచికారి చేయించారు. గత నెల రోజులుగా పట్టణ పరిధిలో సీజనల్ వ్యాధులు వచ్చిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ తో ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్న సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టడం లేదని కాబట్టి ప్రజలు కూడా తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు గురైన సహించేది లేదని కాబట్టి శానిటేషన్ సిబ్బంది ఎప్పటిలాగే సక్రమంగా ప్రజాసేవ చెయ్యాలి అని అన్నారు.

## విద్యార్థి దశ నుండే ఎన్నికలపై అవగాహన చాలా అవసరం

**- ఐజ అక్షర పాఠశాలలో విద్యార్థులకు ఎస్పిఎల్, ఎఎస్పిఎల్ ఎన్నికలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యం**



**ఐజ మేజర్‌న్యూస్:** శుక్రవారం అయిజ అక్షర పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో స్కూల్ కాంప్లెక్స్ ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలని,విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ యు.మహేందర్ అన్నారు. శుక్రవారం అయిజ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ఎస్పిఎల్, ఎఎస్పిఎల్ ఎన్నికలు స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు ప్రజా పద్ధతిలో ఎన్నికల నిర్వహణ కోసం విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్లను మైక్రో అభ్యర్థులను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# భూ రికార్డుల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలి

**- సర్వేయర్లకు జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం**



**వనపర్తి, మేజర్‌న్యూస్:** భూరికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సర్వేయర్లు భూ సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఒ.సి.లోని తన చాంబరు లో అదనపు కలెక్టర్ జిల్లాలోని మండల సర్వేయర్లతో భూ రికార్డుల సర్వే, భూమి సంబంధిత సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎఫ్-లైన్ దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని మండల సర్వేయర్లను ఆదేశించారు. అంతేకాకుండా, భూసేకరణకు సంబంధించిన సర్వే పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. (అసైన్డ్ ల్యాండ్స్), భూదాన భూములు, ప్రభుత్వ భూములకు సంబంధించిన జిఐఎస్ మ్యాపింగ్ పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సర్వేయర్లకు స్పష్టం చేశారు. ఈ పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేయడం ద్వారా భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎ.డి. సర్వే ల్యాండ్ బాలకృష్ణ, అన్ని మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ దంపతులకు ఆహ్వానం పలికిన ఆలయకమిటి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మహా క్షేత్రంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ వారి సతీమణి మహాలక్ష్మికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మరియు దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, కార్య నిర్వాహక అధికారి దీప్తి ప్రత్యేక ఆహ్వానం పలికారు. జోగులాంబ అమ్మవారి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా జరిగే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని అందుకు గాను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి, పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారనీ 22.9.2025 నుంచి 02.10.2025 వరకు శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం అలంపూర్‌లో జరిగే తుంగ భద్రనదిహారతి, తెప్పోత్సవం, లాంటి దైవ కార్యక్రమములలో హాజరుకావాలని శుక్రవారం సంపత్ కుమార్ కి దేవాలయ కమిటీ సభ్యులు గౌరవ ఆహ్వానం పలికారు.

## దేవాలయ విగ్రహాలపై దాడిని ఖండించిన బిజెపి నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం ఉప్పల గ్రామంలోని వినాయకుని ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగింది అని ఇట్టి విషయాన్ని ఖండిస్తున్నాం అని జిల్లా అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి అన్నారు, అలాగే మల్లకల్ మండలం నాగర్దొడ్డి గ్రామంలోని శివాలయంలో ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలోని శివాలయంలో, భాగ్యనగర్లోని ముత్యాలమ్మ దేవాలయం, శివాలయాలు మరియు పలుచోట్ల దేవి%-%దేవతల విగ్రహాలను దుర్మార్గంగా ధ్వంసం చేసిన ఘటనలు సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు వరుసగా జరగడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తప్ప మరేమీ కాదు. ఆలయాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, ఆలయ భద్రతా చర్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన మతపరమైన భావజాలాన్ని అవమానించే విధంగా దాడులు జరుగుతున్నాయి. విశ్వాసాలు, ఆరాధ్య దైవాల పట్ల గౌరవం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ, పాలకులు మౌనంగా ఉండటం, దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించకపోవడం వలన హిందూ సమాజం తీవ్ర నిరాశకు గురవుతోంది. తరచుగా గుళ్ళ పరిసర ప్రాంతాలలో మద్యం సేవించడం, ప్రభుత్వం దీనిపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. భారతీయ జనతా పార్టీ డిమాండ్లు దేవాలయాలపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలి. దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలి ప్రతి దేవాలయానికి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి ఆలయాలపై ప్రభుత్వ పర్యవేక్షణ బలపడేలా తక్షణ చర్యలు చేపట్టాలి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మతపరమైన విశ్వాసాల పై దాడులు కొనసాగితే, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆందోళన చేపట్టకుండా ముందుగానే ప్రభుత్వం రక్షణ చర్యలు చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి %ద% గోపాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,లక్ష్మణ్ గౌడ్ ఉప్పల వెంకటేష్ ఎమ్మెల్యే శంకర్ ముదిరాజ్, తెలుగు కృష్ణ, రఘు వీరరెడ్డి, స్థానిక బీజేపీ కార్యకర్తలు ఉప్పల యువత ఉన్నారు.

## విద్యనే మనందరి భవిష్యత్తుకు భరోసా : ఎంపి డికే అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యనే అందరికిని భవిష్యత్తు కల్పిస్తుంది అని పాలమూరు ఎంపి.డి కె అరుణ అన్నారు.శుక్రవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో బోధనాభ్యాస సామాగ్రి మేళా కార్యక్రంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్య భోధనలో ఉపాధ్యాయులంతా ఆధునికతను జోడించాలని,సులభమైన మార్గంలో విద్యార్థులకు పాటలు అర్థమయ్యేలా చూడాలని అన్నారు. విద్యా ర్థుల ఇంట్రెస్ట్ గుర్తించి అందుకు తగ్గట్లుగా వారిని ప్రోత్సాహించాలని అన్నా రు.ప్రతి ఆడపిల్లచక్కగా చదువుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో పలు కార్యక్రమాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో జయరాం నాయక్ ప్రారంభించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లి,పిల్లల పోషణను మెరుగుపరచడానికి ఉద్దేశించిన"పోషణ్ అభియాన్"కార్యక్రమం నిర్వహించడం జరిగింది,మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి టోర్నమెంట్,క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం జరిగింది. మండల కేంద్రంలోని కిచెన్ గార్డెన్ ను అధికారులు పరిశీలించడం జరిగింది. మండల ఎంఈఓ నాగ్యా నాయక్, మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో ఫస్ట్ ప్రైజ్, కోకోలో సెకండ్ ప్రైజ్ సాధించిన ఊట్కూర్ బాయ్స్ హై స్కూల్



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** ఊట్కూర్ మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్.) ఆధ్వర్యంలో అండర్%-%17 సెలక్షన్ గేమ్స్ నిర్వహించారు.ఈ పోటీల్లో ఊట్కూర్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి, కోకో విభాగంలో రెండవ బహుమతి సాధించారు. ఈ విజయానికి పి.డి. పి.టి.ఐ సాయినాథ్ మార్గదర్శకత్వం అందించగా, బాయ్స్ హై స్కూల్ తరఫున అశోక్ బాబు పాల్గొన్నారు. విజేత విద్యార్థులను స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## వాల్మీకి బోయలకు వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ పదవి కేటాయించాలి : ఉమ్మల్ల రాములు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో జరిగిన వాల్మీకి బోయ ఐక్య కార్యచరణ కమిటీ వనపర్తి జిల్లా నూతన కమిటీ సమావేశంలో భాగంగా జిల్లా చైర్మన్ ఉమ్మల్ల రాములు అధ్యక్షతన నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు కొన్ని ముఖ్య అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది వాటిలో ప్రధానంగా వాల్మీకి బోయ చైతన్య బాట పేరు"తో వాల్మీకులను రాజకీయ,ఆర్థిక, విద్యా, వైద్య పరమైన అంశాలలో జాగృతం చేయడం. అత్యధిక జనాభా కలిగి ఇప్పటివరకు ఎటువంటి రాజకీయ ప్రాధన్యత లేనటువంటి వాల్మీకి బోయలకు వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ పదవి కేటాయించాలని అన్ని పార్టిలను డిమాండ్ చేశారు వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు మండలకమిటీలు వేయాలని తెలిపారు. వాల్మీకి బోయలలో తల్లిదండ్రులులేని పేద విద్యార్థులకు విద్యాపరంగా చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ ఐక్య కార్యచరణ కమిటీ వనపర్తి జిల్లా చైర్మన్ ఉమ్మల రాములు మరియు కన్వీనర్ నరసింహనాయుడు కమిటీ వైస్ చైర్మన్స్ జి.నరేష్ నాయుడు, బుద్దన్నగారి ఆంజనేయులు, మండ్ల లక్షయ్య, ప్రవీణ్ కుమార్, యాదగిరి, మహేష్ నాయుడు, గుజ్జుల బిసన్ననాయుడు, రాఘవేంద్ర, గోవిందు నాయుడు, మీడియా కన్వీనర్ కుమారస్వామి నాయుడు, సంపత్ కుమార్ నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా, మార్చడమే లక్ష్యం : చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణంలోని ఠాగూర్ పాఠశాలలో నిర్వహించిన మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ మా దకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఐజ మండలం ఠాగూర్ హైస్కూల్లో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు ,పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ , ఆల్ప్రాజోమ్,అలవాటు పడి వారి భవిష్యత్తు ప్రమాదంలో నెట్టు వేయబడుతుందని సామాజిక బాధ్యతగా మీ ఆరోగ్యం మీ సంపద డ్రగ్స్ కు నో చెప్పండి, మాదకద్రవ్యాల ఒక వ్యసనం దాని ఉచ్చులో పడకండి, నిజమైన స్నేహితులు తమ స్నేహితులను మాదకద్రవ్యాల బారిన పడకుండగా కాపాడతాడు. త్వరితగతిన మీ మిత్రులకు వివిధ మాధ్యమాల ద్వారా సామాజిక బాధ్యతగా వారి ప్రజల్లో చైతన్యము ద్వారా గద్వాల జిల్లాను, గంజాయి రహిత జిల్లా మార్చే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.అదే విధంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు తప్పనిసరిగా ఉండాలి బడి బయట పిల్లలు భిక్షాటన వంటి పిల్లల్ని గుర్తించి ఫోక్సో చట్టం 18 సంవత్సరాల లో పిల్లలని ఆడపిల్లలని ఎవరైనా లైంగికంగా మానసికంగా శారీరకంగా వారిని ఇబ్బందికి గురి చేస్తే చట్ట ప్రకారం శిక్ష తప్పనిసరి ఉంటుంది, బేటి బచావో బేటి పడావో , సైబర్ క్రైమ్ ఆన్లైన్ గేమ్ విద్యార్థులు, యువత మోసపోతు లక్షలాది రూపాయలు ఆన్లైన్ గేమ్ లో పోగొట్టుకొని వారి భవిష్యత్తును ఆగం చేసుకుంటారు కావున విద్యార్థులు యువత చాలా జాగ్రత్తగా ఉండాలి కావున ఏదైనా ఉంటే ముందుగానే మాకు సమాచారం ఇవ్వండి అని అన్నారు. మత్తు పదార్థాలు వాడితే 100 మరియు1099, 1908 , 1930 సమాచారం ఇవ్వాలని ఈ కార్యక్రమాల్లో, స్కూల్ హెచ్ఎం గోవింద్ రాజ్, జనరల్ స్పెషలిస్ట్ సరోజమ్మ చిట్టెమ్మ ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుండి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు



**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇల్లూరి నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదాం శ్రీనివాసులు, సంఘస్థాపకులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మనసాని నాగరాజు, ఆవోప అధ్యక్షులు నరహరి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి గనేకల్ రామకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నరహరి ప్రవీణ్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు పద్మజ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి రోజుకు ఒక అలంకరణలో పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారని తెలిపారు. 22న శ్రీ బాలా త్రిపుర సుందరి, 23న శ్రీ గాయత్రీ దేవి, 24న శ్రీ అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కాత్యాయనీ దేవి, 26న శ్రీ మహాలక్ష్మీదేవి, 27న శ్రీ మహా చండీ దేవి, 28న శ్రీ లలితా త్రిపుర సుందరి, 29న శ్రీ సరస్వతీ దేవి,30న శ్రీ దుర్గా దేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసుర మర్దని, 2న విజయదశమి పర్వదినం రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు హోమం గోపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

## చిన్న తాండ్రపాడు గ్రామంలోనీ గెలాక్సీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలోని గెలాక్సీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ పండుగను శుక్రవారం ఎంతో ఘనంగా ఆనందంగా జరుపుకున్నారు. ఉదయం నుండే ప్రతి తరగతి విద్యార్థులు అందమైన పూలతో బతుకమ్మలను తయారు చేసి, వాటిని పాఠశాల ఆవరణంలో పేర్చి పాటలు పాడుతూ, చుట్టూ కోలాటాలతో బతుకమ్మను ఆడుతూ ఉత్సాహంగా ముందస్తుగానే పండుగను సంబరం చేసుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి దీపిక బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఇది ప్రపంచంలోనే జరుపుకునే ప్రకృతి పూల పండుగ అని ప్రకృతి పట్ల కృతజ్ఞత, మహిళల ఆరాధన, ఐక్యత, సాంస్కృతిక విలువల ప్రతీక అని చెప్పారు. పిల్లలు చేసిన కోలాటాలు ప్రత్యేకంగా ఆకట్టుకొని అందరిని అలరించాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై పిల్లల ప్రదర్శనలను ఆస్వాదించి, వారిని అభినందించారు. చివరగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఊరేగింపుగా వెళ్ళి చిన్న తాండ్రపాడు గ్రామంలోని ఆర్డీఎస్ కాలువలో బతుకమ్మలను పర్యావరణాన్ని కాపాడే విధంగా నిమజ్జనం చేశారు. ఈ వేడుక పిల్లలలో సాంప్రదాయ గౌరవం, ఐక్యత, సహకారం, పర్యావరణ పరిరక్షణ అవగాహన పెంపొందించడంలో ఒక అద్భుతమైన కార్యక్రమం గా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనీషా,సువార్త, వెంకటరవణమ్మ, రూతు, సునీత, అనిత, సుకన్య చిన్నారి, రాధిక, పర్ణిక, రోజ్ లిన్, తబిత అనూష ప్రతిభ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో వణికిస్తున్న విష జ్వరాలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** సీజన్ ల్ వ్యాధులతో పల్లె పట్టణం అని తేడా లేకుండా ప్రజలు మంచం పడుతున్నారు. మల్దకల్ మండలం ఆయా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బెంబేలెత్తిస్తున్నాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, కాలనీలు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. వైరల్ జ్వరాలతో ప్రజలు వణుకుతున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇంటికి ఒక్కరు చొప్పున జ్వరంతో ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు, దీంతో అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. ఓ పక్క వర్షాకాలం, మరో పక్క గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో జ్వర బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఏది విష జ్వరం, ఏది సాధారణ జ్వరం కూడా అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే అదునుగా తీసుకున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారు.

***గ్రామంలో పారిశుద్ధ్యం కారణం అంటున్న గ్రామ ప్రజలు....*** గ్రామ పాలన చూసే అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. మురుగు కాలువల నుంచి మురుగు తొలగించకపోవడం, ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం, దోమల మందు ఫాగింగ్ చెయ్యకపోవడంతో దోమల వృద్ధి చెంది దోమకాటుతో డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో విష జ్వరాలు వస్తున్నాయయి. కానీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లా అధికారులు, మండల అధికారులు త్వరగా స్పందించి గ్రామంలో దోమల మందు స్ప్రే చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చెంచుపెంటకు చేరని మహిళా మృతదేహం

- అడవిలో వదిలిన 108 సిబ్బంది
- చెంచులకు ఏది భద్రత. మరణిస్తే మృతదేహం గ్రామానికి చేర్చరా
- అడవి మధ్యలొ పడవేసి వెళ్తారా చెంచుల ఆవేదన



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలంలోని నల్లమల ఆటవి ప్రాంతంలో గల ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ (29) అనే మహిళ. గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లగా అక్కడి నుండి మహబూబ్నగర్ పంపించారు. తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ నిన్న సాయంత్రం మరణించగా మృతదేహంను 108 అంబులెన్స్లో తరలించి పర హాబాద్ చౌరస్తా దగ్గర వదిలి వెళ్లారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలివెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెంచులు తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ బతుకులు మారవాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చెంచుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్య - డీఈవో రమేష్ కుమార్




**కల్వకుర్తి మేజర్న్యూస్:** కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్య అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ కు సీఇసీ, ఎంపీహెచ్డబ్ల్యు కోర్సులో నూతనంగా ప్రవేశాలు పొందిన 68 మంది విద్యార్థినీల కోసం 'వెల్కమ్ ఫెషర్స్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఇఓ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ తొలి రోజుల్లో సవాళ్లుగా అనిపించినా క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత, ఆవిష్కరణలతో ముందుకు సాగితేనే బాలికలకు మంచి భవిష్యత్తుకు పునాది పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థినీల మనోభావాలను ఉత్తేజపరిచేలా ఈవెంట్స్ చేపట్టడం ప్రిన్సిపల్ ను డిఇఓ అభినందించారు. ప్రతి సంవత్సరం నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో కస్తూర్బా విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని, ఈ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ప్రతిభను సాధించేలా మొదటి నుండే కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి, మండల విద్యాధికారి శంకర్ నాయక్, కేజీబీవీ ప్రిన్సిపల్ రమాదేవి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పంచముఖి దర్శనానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు

**కొల్లాపూర్ / కోడేరు, మేజర్ న్యూస్:** ప్రతినెల అమావాస్య సందర్భంగా పంచముఖి దర్శించుటకై కొల్లాపూర్ డిపో నుండి ఉదయం 10 గంటలకు బస్సు బయలుదేరునని కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్ తెలిపారు. పంచముఖి వెళ్లే భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పంచముఖిలో నిర్వహించే తేరును చూసుకొని తదుపరి మంత్రాలయం రాఘవేంద్ర స్వామినీ దర్శించుకుని, తదుపరి అలంపూర్ జోగులాంబ దేవాలయం చేరుకొని అక్కడ దేవుని దర్శించుకుని తిరిగి బీచుపల్లి స్నానాలు, దేవుని దర్శనం ముగించుకొని తిరుగు కొల్లాపూర్ బయలుదేరును అని ఆయన తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈనెల 21 ఉదయం 10 గంటలకు బయలుదేరునని ఏమైనా సందేహాలు ఉంటే 9494 27 24 54 నంబర్ను సంప్రదించాలన్నారు.

# హార్వెస్టర్లు తమకు కేటాయించిన సమయానికే హార్వెస్టర్ పనులు ప్రారంభించాలి

## - హార్వెస్టర్ల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి, మేజర్న్యూస్:** జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటల హార్వెస్టింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ నాయక్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పంటలను హార్వెస్టింగ్ చేసే అంశంపై సంబంధిత అధికారులతో పాటు, పలువురు హార్వెస్టర్లతో పాటు సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హార్వెస్టర్లు వారికి నిర్దేశించిన సమయానికే పంటలను హార్వెస్టింగ్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలా కాదని హార్వెస్టర్లు పంటలు పచ్చిగా ఉన్నప్పుడే హార్వెస్ట్ చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంట పచ్చిగా ఉన్నప్పుడు కోయడం వల్ల వరి కొనుగోళ్ల సమయంలో తేమ శాతం లో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. కాబట్టి ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని హార్వెస్టింగ్ చేసేవారు తమకు అధికారులు కేటాయించిన సమయంలోనే పంటను కోయాలని ఆదేశించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే అది ఎఫ్ ఏ క్యూ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అందులో తేమశాతం కూడా కీలకమని చెప్పారు. నిర్దేశించిన సమయంలో హార్వెస్ట్ చేసేటప్పుడు కూడా ఫ్యాన్ స్పీడ్ అధికారులు నిర్దేశించిన విధంగానే ఉండాలని ఆదేశించారు. ఇష్టానుసారంగా హార్వెస్ట్ చేసే వారిపై రవాణా శాఖ దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ మోహన్, డిటిఓ మానస, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికే శ్వస్త నారీ స్వశక్త్ అభియాన్ : ఎంపీడీఓ సుదర్శన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థనారి స్వశక్తఅభియాన్ కార్యక్రమంలోభాగంగా మెగాహెల్త్ క్యాంపు క్యాంపును ప్రారంభించారు. నారాయణపేట ఎంపీడీవో సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ ప్రతిభా భారతి మాట్లాడుతు మాట్లాడుతూ మహిళలు వారి ఆరోగ్యంగాపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు, మెగా హెల్త్ క్యాంపు ఈరోజు నుంచి వచ్చే అక్టోబర్ 1వరకు కొనసాగుతుండని తెలిపారు. మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఇక్కడ అన్ని రకాల నిపుణులైన డాక్టర్లు పరీక్షించి వైద్యం అందిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈఅవకా శాన్ని మహిళలు ఉపయోగించుకొని తమఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు, అలాగే ఈ క్యాంపులో కావలసిన వారికి అన్ని రకాలైన వ్యాధులకు స్పెషలిస్టులు వైద్యం అందించి పూర్తి స్థాయి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కెంచే శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జయలక్ష్మి,డాక్టర్లు డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్, సైకియాట్రి డాక్టర్ అజ్రా ఫాతిమా, డాక్టర్ నవ్య దీప్తి, సూపర్వైజర్ సరస్వతి, ఫార్మసిస్ట్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్, ఏఎన్ఎం అనురాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బిజెపి పార్టీ నాయకులు, కొంగరి రాములు సక ప్రవీణ్ రామకృష్ణ, సాయి కిరణ్ చెన్నప్ప యాదవ్, ఆశ వర్కర్లు, కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చానిక్యరెడ్డి, బిల్ కలెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తుల ఆహ్వానం

**మాగనూర్ మేజర్న్యూస్:** మండలంలోని మందిపల్లిజిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ 2025-26 విద్యా సంవత్సరానికి ఒక టీచర్, ఆయాపోస్ట్లకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. తిమ్మన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫ్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు కనీస ఇంటర్,ఆయాకు ఏడవ విద్యార్హత ఉండాలన్నారు. ముఖ్యంగా స్థానికులై కనీస 18 నుంచి 44 మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నా రు. దరఖాస్తులకు నేడు చివరి తేదీ, అనంతరం జిల్లా స్థాయిలో కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపీక జరుగుతుందన్నారు. విద్యాసంవత్సరంలో భాగంగా 10నెలలు గౌరవవేతనం చెల్లించడం జరుగుతుందన్ని పేర్కొన్నారు.

## బిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

### - ప్రారంభించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి, మేజర్ న్యూస్:** మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో బిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని ప్రారంభించారు. అల్లాదయతో అందరూ మంచిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది ఎండి నిరంజన్ బాబా జిల్లా ఎస్పీని సన్మానించారు, పలువురు నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్గల్, ఖిల్లఘణపురం,

నాగర్కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు 8008622757